- పగిడిద్దరాజుతో జరిపించిన ఆలయ పూజరి సాంబలక్ష్మి
- గిరిజన సంప్రదాయ పద్ధతిలో వేడుక
- వేలాదిగా తిలకించిన భక్త జనం
- పెండ్లితో ప్రత్యేకత చాటుకున్న నంది మేడారం

ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో సమ్మక్క- పగిడిద్దరాజు కల్యాణం జరిపిస్తున్న పూజారి లక్ష్మి

తన్మయీయం.. సమ్మక్క కల్యాణం

బయ్యారం, ఫిబ్రవరి 23: నంది మేడారంగా ప్రసిద్ధిగాంచిన నామాలపాడు సమ్మక్క–సారలమ్మ వైభవంగా జరుగుతున్నది. గురువారం రాత్రి ఆలయంలో వనదేవత సమ్మక్క – పగిడిద్దరాజు కల్యాణం కనుల పండుగాలా జరిగింది. సమ్మక్క తల్లి గద్దెపైకి చేరుకున్న తర్వాత ఆలయ ప్రాంగణంలో పగిడిద్దరాజుతో పెండ్లి తంతు జరిపించడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రత్యేకంగా తయారు చేసిన సమ్మక్క, పగిడిద్ద రాజు విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి, ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో మేళతాలాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ పూజూరి తుర్సం సాంబలక్ష్మి కల్యాణ తంతును వైభవంగా జరిపించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని కనులారా వీక్షించి పులకించిపోయారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా సమ్మక్క, పగిడిద్దరాజు కల్యాణం నామాలపాడు నందిమేడారం జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లుల దర్శనానికి జాతర చివరి రోజు శుక్రవారం కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మూడు రోజుల్లో సుమారు 60వేల నుంచి 80వేల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు ఆలయ నిర్వాహకుడు సర్వేశ్ తెలిపారు.

ఎమ్మెల్యే కోరం ప్రత్యేక పూజలు

నామాలపాడు, గంధంపల్లి వనదేవతల ఆలయాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక పూజలు చేశారు. రెండేళ్లకోసారి జరిగే సమ్మక్క–సారలమ్మ జాతరకు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారపు నాగేశ్వరావు, జాతర నిర్వాహకులు సర్వేశ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

జాతర ప్రాంగణంలో భక్తజన సందోహం

వనదేవతలకు ప్రణమిల్లి

లక్షలాదిగా తరలివచ్చి తల్లులను దర్శించుకున్న భక్తులు

గూడూరు, ఫిబ్రవరి 23 : మహిమగల తల్లులు వనం విడిచి జనంలోకి రావడంతో భక్తజనం ప్రణమిల్లి మొక్కులు చెల్లించుకున్నది. తన్మయత్వంతో పరవశించిపోయింది. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు అటవీప్రాంతంలోకి వెళ్లి భోజనాలు చేసి సరదాగా గడిపారు. పిల్లా జెల్లా, గొడ్డూగోద సల్లగుండాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని చింతలగట్టు వట్టి వాగు సమ్మక్క–సారలమ్మ జాతరకు శుక్రవారం లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. అమ్మవార్లు గద్దెలపై ఉండడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, జాతర ప్రశాంతంగా జరుగుతున్నదని ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన పూజారి దారం సిద్దూ తెలిపారు. శనివారం ఉదయం అమ్మవార్లు వన ప్రవేశం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో జాతర కమిటీ అధ్యక్షుడు పెనుక నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఈ సం సహదేవుడు, పూజారుల సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, జాతర కమిటీ బాధ్యులు వాసం భద్రయ్య, సుధాకర్, వీరస్వామి, పూనెం జనార్దన్, దారం సురేశ్, పోతయ్య, వజ్జయ్య, సాంబరాజు, వీరభద్రం, అశోక్, భద్రమ్మ, బుచ్చమ్మ పాల్గొన్నారు.

సమ్మక్క తల్లికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

లంబాడాలకు మంత్రి పదవి కేటాయించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : రాష్ట్ర ప్రభుత్వంలో లంబాడాలకు తక్షణమే మంత్రి పదవి కేటాయించాలని లంబాడా హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర కో కన్వీనర్ గుగులోత్ భీమానాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యాన్ని తెలంగాణలో తెచ్చింది తమ లంబాడా జాతి అని, తిరిగి ఇంటికి పంపించేది కూడా తమ జాతేనన్నారు. 40 లక్షల మంది ఉన్న బంజారా జాతికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానపర్చడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఎంతోమంది పోరాటం చేశారని, వారిని గుర్తించి న్యాయం చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల విషయంలో అసలు దరఖాస్తు చేసుకోని వారికి టికెట్లు ఇచ్చిందని, నిరంతరం పార్టీని నమ్ముకొని ఉన్న వారికి మాత్రం అన్యాయం చేసిందన్నారు. తక్షణమే మంత్రి పదవి కేటాయించకపోతే లంబాడాల లడాయి సభలను రాష్ట్రమంతటా నిర్వహిస్తామని హెచ్చరించారు.

రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి ఓకే

కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ మాలోత్ కవిత

కేసముద్రం, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఉత్తర్వులు విడుదలైనట్లు ఎంపీ, బీఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత శుక్రవారం తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న అండర్ బ్రిడ్జి నుంచి నిత్యం మురికి నీరు ప్రవహించడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు పలుమార్లు తన దృష్టికి తీసుకవచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రైల్వే శాఖ అశ్వినీవైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మార్కెటింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కేసముద్రంలో అండర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. రైల్వేశాఖ అధికారులు పలుమార్లు కేసముద్రంలో అండర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న అండర్ బ్రిడ్జి నుంచి ప్రయాణాలు జరగడానికి ఎంపీ నిధుల నుంచి తాత్కాలిక మరమ్మతు చేపట్టినట్లు తెలిపారు. ఈక్రమంలో కేసముద్రంలో 421/31-33 కిలో మీటరురాయి సుమారు రూ.5 కోట్లతో అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి ఉత్తర్వులు విడుదల చేసిన రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎంపీ కవిత (ఫైల్)

గుడుంబా స్థావరాలపై దాడి

వంద లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

చిన్నగూడూరు, ఫిబ్రవరి 23 : గుడుంబా స్థావరాలపై గురువారం రాత్రి పోలీసులు దాడులు చేసి, ఒకరిపై కేసు నమోదు చేశారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం ఫకీరతండాకు చెందిన మాలోత్ వెంకన్న చిన్నగూడూరు మండలంలోని తన వ్యవసాయ క్షేత్రం వద్ద గుడుంబా తయారు చేస్తుండగా, స్థానికుల సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. వంద లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి, ఆరు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, వెంకన్నపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సోమన్న, నరేశ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

కేసముద్రం, ఫిబ్రవరి 23 : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గునిగంటి మల్లమ్మ కుటుంబానికి సమ్మె గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామల నర్సయ్య, చాగంటి రాములు, చీకటి ప్రశాంత్, పుట్ట ప్రభాకర్‌గౌడ్, బూర సురేశ్‌గౌడ్, శీలం మహేశ్, దేవేందర్, రాజేందర్, సుమన్, రాజ్ కుమార్, వంశీ, మహేందర్, అశోక్, సన్నీ, శ్రీను, సంతోష్, సతీశ్, కళాధర్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

కేసముద్రం, ఫిబ్రవరి 23: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు బట్టు నాగేశ్వరరావు అన్నారు. ఢిల్లీలో రైతులపై కాల్పులకు వ్యతిరేకంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి రైతులకు క్షమాపణ చెప్పి రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. బండి రాజు, ఉపాధ్యక్షుడు జిలకర బాబు, నూకల లింగస్వామి, పబ్బతి సాగర్, బట్టు మధు పాల్గొన్నారు.

హామీలను మోదీ నెరవేర్చాలి

దంతాలపల్లి: పండించిన పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేసి రైతులకు కేంద్రం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమవేశంలో మాట్లాడారు. ఢిల్లీలో శాంతియుతంగా ఉద్యమిస్తున్న రైతులపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. రైతులపై లాఠీచార్జి, రబ్బరు బుల్లెట్లతో దాడి చేసిన ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్..

- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- మృతుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

చిన్నగూడూరు, ఫిబ్రవరి 23: మండలంలోని వేములపల్లి గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న కొన్ని నెలల క్రితం మృతి చెందాడు. వెంకన్న బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండడంతో అతడి కుటుంబానికి రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరైంది. శుక్రవారం మండలంలోని ఉగ్గంపల్లిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ వెంకన్న కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు ఆయూబ్ పాషా, పార్టీ మండల నాయకులు జీ యాకయ్య, కే గణేశ్ పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

ముంగి రమేశ్‌కు ఘన నివాళి

గార్ల, ఫిబ్రవరి 23: ముంగి రమేశ్ 8వ వర్ధంతి సందర్భంగా మద్దివంచ గ్రామంలో ఆయన స్తూపం వద్ద సీపీఐ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముంగి రమేశ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి రాగం రమేశ్, భిక్షమయ్య, వెంకన్న, వీరన్న, భీముడు, పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

తిపతమ్మతల్లి ఇరుముడి కార్యక్రమం

గార్ల, ఫిబ్రవరి 23: గోపాలపురం గ్రామంలో తిపతమ్మతల్లి ఇరుముడి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 41 రోజులు తిపతమ్మ తల్లి మాల ధరించిన 15 మంది స్వాములు ఇరుముడి నిర్వహించారు. ఎంపీటీసీ రాజకుమారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు పాల్గొన్నారు.

ఇరుముడితో మాలధారులు

మౌలిక వసతులు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : పట్టణంలోని జగ్జీవన్‌రావు కాలనీ, కేటీఆర్ కాలనీల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. కాలనీలకు రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. సర్వే చేసి అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, రాధ, సుధ, మోతీలాల్, ఉపేందర్, బాలరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ సెంటర్‌లో లాస్య నందిత చిత్రపటానికి వాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం

నెల్లికుదురు, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చెందడం బాధాకరమని జాతీయ మాల మహానాడు నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ మాలమహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు భాస్కర్ మాట్లాడుతూ.. నందిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. వారి కుటుంబంలో ఒకరిని ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు కారం ప్రశాంత్, యాకూబ్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు : సీఐ

నెల్లికుదురు, ఫిబ్రవరి 23 : ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణాచేస్తే కఠిన చర్యలు తప్పవని తొర్రూరు సీఐ టీ సంజీవ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఇసుక రవాణాను కట్టడి చేయడానికి కందకాలు తవ్వించినా ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి రవాణా చేస్తున్నారని అన్నారు. ఇసుక రవాణా చేస్తూ ట్రాక్టర్ పట్టుబడితే శాశ్వతంగా సీజ్ చేస్తామని, రెండు, మూడు రోజుల్లో కఠిన చర్యలు అమలు చేయనున్నట్లు తెలిపారు.

సీఐ సంజీవ

ఐనవోలు మల్లన్న ఆలయ హుండీల లెక్కింపు

ఐనవోలు, ఫిబ్రవరి 23: ఐనలోలు మల్లికార్జునస్వామి హుండీ ఆదాయాన్ని ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. 35 రోజులకు 18 హుండీలను లెక్కించగా, రూ. 44.46 లక్షల నగదు, వివిధ రకాల టిక్కెట్ల ద్వారా రూ.1.32కోట్ల ఆదాయం సమకూరింది. హుండీ, టిక్కెట్ల ద్వారా మొత్తం రూ. 1,76,48,169 వచ్చినట్లు ఈవో చెప్పారు. పరిశీలకులుగా ఎండోమెంట్ నుంచి జీ సంజీవరెడ్డి, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, హెడ్ కానిస్టేబుల్ రఘునరెడ్డి, కానిస్టేబుల్ మునిగాల రాజు, అర్చకులు, సిబ్బంది కిరణ్, మధుకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మేడారం వెళ్లే భక్తులకు అల్పాహారం

తొర్రూరు, ఫిబ్రవరి 23 : మేడారం జాతరకు వెళ్లే భక్తులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం అభినందనీయమని రీజియన్ చైర్మన్ డాక్టర్ వీ శారద అన్నారు. తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని శారద ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో మేడారం వెళ్లే భక్తులు, ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లకు అల్పాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. క్లబ్ సేవలను విస్తృత పరుచాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే టీచర్స్ క్లబ్ సభ్యులు అందరూ అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, చార్టర్డ్ ప్రెసిడెంట్ సూర ఉపేందర్‌రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేశ్, పూర్వ అధ్యక్షుడు రాయిపల్లి యాకయ్య, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ తోట రమేశ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం అందిస్తున్న చైర్మన్ శారద, క్లబ్ ప్రతినిధులు

నల్లచట్టాలను రద్దు చేయాలి



మహబూబాబాద్ రూరల్: మార్కెట్ ఎదుట నిరసన తెలుపుతున్న యూనియన్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 23 : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులపై జరిగిన దాడులను ఖండిస్తూ శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ అనేక ఇబ్బందులు పెడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను చర్చలకు పిలిచి ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, లక్ష్మణ్, లాలు, నవీన్, జనార్దన్ పాల్గొన్నారు.

గాంధీ సెంటర్‌లో ఆందోళన

డోర్నకల్, ఫిబ్రవరి 23 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు. ఢిల్లీలో సమ్మె చేస్తున్న హర్యానా రాష్ట్రానికి చెందిన రైతు పోలీసులు కాల్పుల్లో మృతి చెందడాన్ని నిరసిస్తూ డోర్నకల్‌లోని గాంధీ సెంటర్‌లో సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి అన్నంపెట్టే రైతులపై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదన్నారు. దేశంలో స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, పావని వెంకన్న, రమేశ్, నవాబ్, లింగ స్వామి, జేవీఆర్, పద్మ పాల్గొన్నారు.

డోర్నకల్: నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, సక్రాం నాయక్‌తండ గ్రామ కాపురస్తులగు శ్రీ/శ్రీమతి బానోతు సుజాత, భర్త: వీరన్న, నివాసం: గ్రామము: సక్రాం నాయక్‌తండ, మండలం కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 4196/2023, తేది: 10-04-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 547/C/1, 547/C/2, 547/C/3, 547/C/4, ప్లాట్ నెం. 29(Part)లో భాళీస్థల విస్తీర్ణం: 119.66 చ.గ.ల సమము 100.05 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 24 ఫీట్ల వెడల్పు మున్సిపాలిటీ రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 18, ఉత్తరం: ప్లాట్ నెం. 29 (Part), దక్షిణం: ప్లాట్ నెం. 28.
తేది: 23-02-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సింగం వినోద్,** S/o : **లింగయ్య, వయస్సు :** 37 సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** స్టేషన్ బస్తీ స్ట్రీట్, ఇల్లందు , ఇల్లందు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు వార్లీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయతి మొగిలిచెర్ల, మండలం, మండల పరిషత్తు కురవి, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రారు, మహబూబాబాద్ వారి పరిధిలో గల మొగిలిచెర్ల రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 244/B/2/2/2 మింజుమలే ప్లాట్ నెం. 19లోని ఖాళీ స్థల విస్తీర్ణం : 258.86 చ॥గ॥లు, సమము : 216.52 చ॥మీ॥లు, గల సదరు స్థలములో ఎటువంటి నిర్మాణములు లేవు. **డాక్యుమెంట్ నెం. 4835/2023** గల ఆట్టి ఆస్తికి హద్దులు :**తూర్పు:** 66 ఫీట్ల వైడ్ ప్రహాజులు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 29, **ఉత్తరం :** ప్లాట్ నెం. 18, **దక్షిణం :** ప్లాట్ నెం. 20.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ॥ 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక **9581478475**
NTW-323017

★**హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ,** బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

WANTED

★**హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి** సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565